క్లుప్తంగా

అంబటిని కలిసిన పిన్నమనేని



అంబటికి వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

టి.నరసాపురం : మక్కినవారిగూడెం జిమ్మి చెరువుకు మరమ్మతులు చేయించాల్సిందిగా జల వనరుల శాఖామంత్రి అంబటి రాంబాబును కోరినట్లు వైఎస్సార్ సీపీ నాయకులు పిన్నమనేని మురళి తెలిపారు. పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు చెరువు అభివృద్ధికి నిధులు అవసర మని, నిధులు మంజూరు చేయాలని కోరుతూ మంత్రికి రాసిన లేఖను తాను, పామాయిల్ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మూరి శ్రీనివాసరెడ్డి శని వారం విజయవాడలో మంత్రిని కలిసి అందజేసి నట్లు వివరించారు. దానికి మంత్రి అంబటి సానుకూలంగా స్పందించారని చెప్పారు.

శ్రీవారి పథకాలకు రూ.2 లక్షల విరాళం



దాతకు విరాళం బాండ్ పత్రం అందిస్తున్న దృశ్యం

ద్వారకాతిరుమల : శ్రీవారి పథకాలకు ఇద్దరు భక్తులు వేరువేరుగా శనివారం రూ. 2,00,232 ను విరాళంగా అందజేశారు. తాడేపల్లిగూడెంకు చెందిన ద్వారకాతిరుమల గార్లిక్ యజమాని నిత్యాన్నదాన పథకానికి ఎం.గంగరాజు పేరున రూ. 1,00,116ను, హైదరాబాద్‌కు చెందిన ఇం కొల్లు సాయి వీణాధారి గోసంరక్షణ పథకానికి రూ.1,00,116 ఆలయ కార్యాలయంలో జమచే శారు. దాతలకు ఆలయ ఏఈఓ ఆర్.లక్ష్మణ స్వామి విరాళం బాండ్ పత్రాలను అందించారు.

వాసవి, వనిత క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గానికి నియామక పత్రాలు అందజేత

కామవరపుకోట : వాసవి, వనిత క్లబ్ నూతన కార్యవర్గాన్ని స్థానిక చౌతనా సెంటర్లో గల రామాలయం వద్ద శనివారం ఎన్నుకున్నారు. ఇం టర్నేషనల్ జాయింట్ సెక్రెటరీ పత్తి విశ్వనాథ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. వాసవి క్లబ్ అధ్యక్షుడిగా జయవరపు లక్ష్మణ వరప్రసాద్, సెక్రటరీగా సమయమంతుల పూర్ణ చంద్రరావు, కోశాధికారిగా నంబూరి వరప్రసాద్, వనిత క్లబ్ అధ్యక్షురాలిగా కంభం పాటి కుమారి, కార్యదర్శిగా గుడిమెట్ల వెంకట లక్ష్మి, కోశాధికారిగా గుడిమెట్ల లీలా కుమారిలను ఎన్నుకొని ప్రమాణస్వీకారం చేయించారు.

సమస్యలు పరిష్కరించాలి

జంగారెడ్డిగూడెం : మునిసిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య శనివారం మునిసిపల్ కమిషనర్ పి.భవానీ ప్రసాద్‌కు విన తిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ కార్మికులకు ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని, 15 క్యాజువల్ లీవ్‌లు ఇవ్వా లని, విశ్రాంత కార్మికులకు, చనిపోయిన కార్మికు లకు సంబంధించి చెల్లించాల్సిన ప్రయోజనా లను వెంటనే అందజేయాలని కోరారు. కార్యక్ర మంలో పార్టీ మండల కార్యదర్శి జేవీ రమణ రాజు, మండల కౌన్సిల్ సభ్యుడు పి.బాలకృష్ణ, స్థానిక మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీ యూసీ) అధ్యక్ష కార్యదర్శులు కొత్తూరి నాగేశ్వర రావు, కునపాముల విఘ్నేష్, పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు



ముగ్గుల పోటీలు తిలకిస్తున్న దృశ్యం

చింతలపూడి : మన సంస్కృతీ, సాంప్రదాయా లను ముందుతరాల వారికి వారసత్వంగా అం దించాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా పి శ్రీని వాసరావు పిలుపునిచ్చారు. యర్రంపల్లి గ్రామం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా శిబిరాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భం గా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు గ్రామంలో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. భోగి మంటలు వేసి మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. గెలు పొందిన మహిళలకు సర్పంచ్ ఆగ్నేస్ నగదు బహుమతులు అందచేశారు.

నేడు విద్యుత్ ఉండని గ్రామాలు

ద్వారకాతిరుమల : మండలంలోని దేవినేనివా రిగూడెం, రామన్నగూడెం, హెచ్.లింగపాలెం, తిమ్మాపురం, మెట్టగూడెం గ్రామాలకు ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయను న్నట్టు విద్యుత్ శాఖ ఏఈ నరసింహ స్వామి శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వెం కటకృష్ణాపురంలోని 132/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి, దేవినేనివారిగూడెం లోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ వరకు నూతనంగా 33 కేవీ ఫీడర్‌ను వేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, గమనించాలని కోరారు.

పింఛన్ల పంపిణీలో ఏపీదే అగ్రస్థానం

- చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా
- కామవరపుకోటలో నూతన పింఛన్ల పంపిణీ



కామవరపుకోట ఆర్యవైశ్య కల్యాణ మండపంలో కొత్త పింఛన్లు ఇస్తున్న ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా

కామవరపుకోట : అత్యధికంగా పింఛన్లు పంపిణీ చేయటంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలుస్తుం దని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. శనివారం కొత్త పింఛన్ల పంపిణీ వారోత్స వాల్లో భాగంగా స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపం లో ఎంపీడీవో కె.శ్రీదేవి అధ్యక్షతన ఎమ్మెల్యే ఎలీజా నూతన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు 7,843 మందికి పింఛన్లు అందిస్తుండగా, కొత్తగా 225 మంది పింఛన్లతో మొత్తంగా నెలకు రూ.2,11,57,250 అందిస్తున్నారన్నారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం నెరవే రుస్తూ రాష్ట్ర సంక్షేమానికి ఏటా రూ.1.80 లక్షల కోట్లు కేటాయించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడి పిస్తున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధం గా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పింఛన్ ఇస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదే అని గుర్తు చేశారు. రూ. 2 వేలగా ఉన్న పింఛను అధికారం చేపట్టగానే ఏడాదికి రూ.250 చొప్పున పెంచుకుంటూ నేడు రూ.2750 ఇవ్వటం సీఎం జగన్‌కే సాధ్యమైందని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో పింఛన్ కావాలం టే చెప్పులు అరిగేలా జన్మభూమి కమిటీలు చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. కానీ ఇప్పుడు కుల, మత రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ గతంలో ఎన్నడూ లేని విధంగా దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 64 లక్షల పింఛన్లు ఇస్తూ సీఎం జగన్ రాష్ట్ర ప్రజల మన్ననలను పొందుతున్నా రన్నారు. ఇది చూసి ఓర్వలేక, చేసేదేమీ లేక తెలుగు దేశం పార్టీ నాయకులు పబ్లిసిటీ పేరుతో అమాయక ప్రజలకు మందు, పులిహోర పొట్లాలు ఆశ చూపి సభల పేరుతో ప్రజలు ప్రాణాలు బలి తీసుకుంటు న్నారన్నారు. ఇకనైనా టీడీపీ నాయకులు జగన్ పాల నను చూసి సిగ్గుపడాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ తమ్మి శెట్టి గిరిజ, పార్టీ మండల కన్వీనర్ మిడత రమేష్ బాబు, టౌన్ కన్వీనర్ నానాది సాగర్, మండల విద్యాశాఖ అధికారి డి.సుబ్బారావు, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ పండు జగదీష్, కామవరపు కోట సర్పంచ్ కరిపోతు అనూష, వీరిశెట్టిగూడెం సర్పంచ్ దేవరపల్లి రామ్మోహనరావు, కో–ఆప్షన్ సభ్యులు షేక్ కరీముల్లా, ఎంపీటీసీలు బోల్లు వెం కట సత్యనారాయణ, మేడంకి పద్మ, పోలిమట్ల ప్రశాంత్, బూరుగు శ్రీను, వైఎస్సార్‌సీపీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చాలా ఆనందంగా ఉంది



మాకు ఏ విధమైన ఆదాయం లేదు. నా భర్త, నేను వయసు పైబడి కష్టప డలేని పరిస్థితిలో ఉన్నాం. ఈ కష్టకా లంలో మాకు సీఎం జగన్ పింఛన్ ఇచ్చి ఆదుకున్నారు. చాలా సంతో షంగా ఉంది

– మరీదు దుర్గమ్మ, రావికంపాడు, కామవరపుకోట మండలం

కొడుకులా ఆదుకున్నాడు



నాకు ఇద్దరు కుమార్తెలు. వివాహం అయ్యి అత్తారింటికి వెళ్లిపోయారు. నా భార్య అనా రోగ్యంతో మృతి చెందడంతో నేను ఒంట రిగా జీవిస్తున్నాను. నాకు జీవనోపాధికి డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నాను. సీఎం జగన్ నాకు పింఛన్ ఇచ్చి నన్ను కొడుకులా ఆదుకున్నాడు.

– గోగు మారియా, సాగిపాడు, కామవరపుకోట మండలం

సీఎం జగన్‌కి రుణపడి ఉన్నా



వయసు పైబడి అనారోగ్యంతో కష్టపడలేని పరిస్థితిలో ఉన్నా. మందులకు, కనీస ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నాను. సీఎం జగన్ నాకు పింఛన్ ఇవ్వటంతో పాటు అనేక సంక్షేమ పథకాలు పెట్టి మమ్ములను అన్ని రకాలుగా ఆదుకుంటున్నారు. సీఎం జగన్‌కి రుణపడి ఉన్నా.

– చలమాల వెంకట సత్యనారాయణ, తడికలపూడి, కామవరపుకోట మండలం

కష్టపడితేనే సముచిత స్థానం

- కన్నాపురం, పోలవరంలలో వలంటీర్లు, సచివాలయ కన్వీనర్ల సమావేశం
- విధి విధానాలపై ఎమ్మెల్యే బాలరాజు దిశానిర్దేశం



కన్నాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న పోలవరం ఎమ్మెల్యే బాలరాజు

కొయ్యలగూడెం : ప్రజాస్వామ్య అభివృద్ధి వ్యవస్థను సక్రమంగా అమలు చేయడంలో వైఎ స్సార్‌సీపీ ప్రభుత్వానికి సచివాలయ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు రెండు కళ్లుగా వ్యవహరిం చాలి అని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. కన్నాపురంలోని ఫంక్షన్ హాల్‌లో శనివారం సాయం త్రం సచివాలయ నూతన కన్వీనర్లుగా నియమిం పబడిన 66 మంది సభ్యులకు అదేవిధంగా మండల వ్యాప్తంగా సచివాలయాలలోని వాలంటీర్లుగా సేవలు అందిస్తున్న 400 మంది సభ్యులకు ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేశారు. వారి విధివిధానాలు, నియమ నిబంధనలు బాధ్యతల గురించి ఎమ్మెల్యే విశదీక రిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు సమన్వయ వారధు లుగా సారథులగా వ్యవహరించాలని కోరారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలు ధర్మానికి–అధర్మానికి, న్యాయా నికి–అన్యాయానికి, ప్రజాస్వామ్యానికి – అప్రజా స్వామ్యానికి, నీతికి – అవినీతికి మధ్య జరిగే సమరం అని ఎమ్మెల్యే అభివర్ణించారు. ఇప్పటికే వలంటీర్ల వ్యవస్థ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుం ది అని ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకు దిక్సూచిగా నిలబ డిందని అదేవిధంగా సచివాలయ కన్వీనర్ల నియామ కాన్ని కూడా రుజువు చేయాలి అని పిలుపునిచ్చారు. ఎంపీపీ గంజిమాల రామారావు, జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు, మం తెన సోమరాజు, గాడిచర్ల సోమేశ్వరరావు, ఉప్పల పద్మావతి, తాడిగడప రామకృష్ణ, చిక్కాల దుర్గాప్ర సాద్, తమ్మిర్సి బ్రహ్మయ్య, ఎస్‌కే బాజీ, గంటా శ్రీను, పసుపులేటి రాంబాబు, కడకట్ల గద్దియ్య, తేలే శ్రీను, చిడిపి రవి తదితరులు పాల్గొన్నారు.

పోలవరంలో...

పోలవరం రూరల్ : వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి, మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. పోలవరం గ్రామంలో నిర్వహించిన గడపగడపకూ కార్య క్రమం అనంతరం స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో నూతనంగా నియమితులైన సచివా లయ కన్వీనర్‌లు, గ్రామ వలంటీర్ల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ కన్వీనర్‌లకు, వలంటీర్లకు రాబోయే రోజుల్లో చేయబోయే కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరూ ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవ సరం ఉందన్నారు. కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం కల్పిం చడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి సమన్వయంతో పనిచేయాలన్నారు. సచి వాలయ వలంటీర్లు, కన్వీనర్‌లు, స్థానిక ప్రజాప్రతి నిధుల సహాయ సహకారాలతో ముందుకు వెళ్లాల న్నారు. గ్రామస్థాయిలో ఏ సమస్యలు ఉన్నప్పటికీ తెలియజేసి పరిష్కారానికి కృషిచేయాలన్నారు. ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, జెడ్పీటీసీ కలుం హేమకుమారి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బుగ్గా మురళీకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

పోలవరం రూరల్ : పోలవరం తాలూకా యూనిట్ ఏపీ ఎన్‌జీవోస్ అసోసియేషన్ 2023 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఆవిష్కరించారు. పోల వరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏపీఎ న్‌జీవోస్ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి క్యాలెండర్ ఆవి ష్కరణకు విజ్ఞప్తి చేయడంతో ఆయన వెళ్లి క్యాలెం డర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్‌జీవోస్ అం దరూ సేవాభావంతో తమ విధులు నిర్వహించా లన్నారు. కార్యక్రమంలో ఏపీఎన్‌జీవోస్ అధ్యక్షుడు బి.నాగేశ్వరరావు, సెక్రటరీ ఎస్.శ్రీనుబాబు, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్, జాయింట్ సెక్రటరీ పోశమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సైకిల్ అందజేత



విద్యార్థిని దివ్యకు సైకిల్ అందజేసిన వారధి ట్రస్ట్ సభ్యులు

జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెంలో వారధి ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక జిల్లా పరి షత్ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వసంతాటి షారోన్ దివ్యకు సైకిల్ అందజేశారు. వారధి ట్రస్ట్ వ్యవస్థాపకులు వలవల తాతాజీ నేతృత్వంలో జరిగిన ఈ కార్య క్రమంలో ప్రవాస భారతీయుడు వడ్లపల్లి రాజ్‌కు మార్ వితరణతో విద్యార్థినికి సైకిల్ అందజే శారు. తాతాజీ మాట్లాడుతూ ఇందిరానగర్ కాలనీలోని అభయాంజనేయస్వామి 6వ వార్షి కోత్సవం లోపు ట్రస్ట్ ఆధ్వర్యంలో 18మంది బాలికలకు సైకిళ్లను ఉచితంగా అందజేయాలని నిర్ణయించామన్నారు. దీనిలో భాగంగా ఇప్పటి వరకు మూడు సైకిళ్లు అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సామాజికవేత్త కేఎల్ఎన్ ధన కుమార్, ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యా యులు జి.శ్రీనాగేశ్వరకుమార్, మద్దిపాటి శ్రీను, కొత్తపల్లి సురేష్, అరుణ్ కుమార్, రాజు, చందు, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగన్ ధ్యేయం

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే బాలరాజు, చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా



పోలవరంలో వైఎస్సార్ బీమా చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



జంగారెడ్డిగూడెంలో సంక్షేమ పథకాలపై లబ్ధిదారుల నుంచి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఎలీజా

పోలవరం రూరల్ : కుల, మత, వర్గ రాజకీయలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగ న్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. పోలవరంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చారు. ఇంటింటికీ వెళ్లి గత మూడున్నరేళ్లుగా సంక్షేమ పథకాల ద్వారా అందిన లబ్ధిని ప్రజలకు వివరిం చారు. లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందించారు. ఎవరికైనా సంక్షేమ పథకాలు అంద కపోతే వెంటనే సచివాలయంలో దరఖాస్తు చేసుకోవా లన్నారు. గ్రామంలో సమస్యలను ప్రజలు ఎమ్మెల్యేకు వివరించగా, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పింఛన్ల పంపిణీ

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టు బడి పింఛన్ లబ్ధిదారులకు ఏడాదికి రూ.250 చొప్పున పెంచుకుంటూ వెళుతున్నారని ఎమ్మెల్యే బాలరాజు అన్నారు. నూతన సంవత్సరంలో పింఛన్‌దారులకు రూ.2750 చొప్పున అందిస్తున్నట్లు చెప్పారు. పోల వరం మండలంలో 235 కొత్త పింఛన్‌లు మంజూరు చేశామన్నారు. వైఎస్సార్ బీమా పథకం కింద 15మం ది లబ్ధిదారులకు రూ.15లక్షల చెక్కును ఆయన అం దజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, జెడ్పీటీసీ కలుం హేమకుమారి, వైఎస్సార్‌సీపీ మండ లాధ్యక్షులు బుగ్గా మురళీకృష్ణ, సర్పంచ్ పాడుం పుష్ప, ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాసబాబు, సీఐ కె.విజ యబాబు, పలు శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎం పీటీసీలు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

మళ్లీ సీఎంగా జగనన్నను గెలిపించాలి

జంగారెడ్డిగూడెం : సంక్షేమం నిరంతరం కొనసాగాలం టే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెం 28వ వార్డులో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా వారికి అందిన లబ్ధి వివరాలు తెలుసుకోవడంతో పాటు, ప్రజల సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిజాయితీకి నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో గెలిచిన నాయ కులు ఇలా ప్రజల మధ్యకు వెళ్లలేదన్నారు. తాము చెప్పింది చేశామని, ఇంకా చేస్తూనే ఉంటామని, ఆ ధైర్యమే తాము ప్రజల్లోకి వెళ్లగలిగేలా చేస్తోందన్నారు. మునిసిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, వైస్ చైర్మన్ ముప్పిడి అంజి, ఐసీడీఎస్ రీజనల్ కో–ఆర్డినేటర్ వం దనపు సాయిబాల పద్మ, వైఎస్సార్ సీపీ మండల, పట్టణాధ్యక్షులు వామిశెట్టి హరిబాబు, పీపీఎన్ చంద్ర రావు, కౌన్సిలర్‌లు కనుమూరి లావణ్య, చిటికెల అచ్యుతరామయ్య, ఎల్‌వీఆర్, తడికమళ్ల మురలి, నేట్రు సుబ్బలక్ష్మి, నాయకులు బత్తిన చిన్న, సొసైటీ డైరెక్టర్ చిప్పాడ వెంకన్న, అనిల్‌కుమార్ గౌడ్, ఏరియా ఆసుపత్రి హెచ్‌డీఎస్ సభ్యులు రాపోలు భావన రుషి, నేట్రు గణేష్, డిగ్రీ కళాశాల విద్యాకమిటీ చైర్మన్ మహ మద్ హఫీజ్, పెసరగంటి త్రిమూర్తులు, కంచర్ల విష్ణు, కళ్యాణ్ వర్మ, గంజి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి



జంగారెడ్డిగూడెం సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్రీడలను ప్రారంభిస్తున్న డీఎస్పీ సత్యనారాయణ

జంగారెడ్డిగూడెం : విద్యార్థులు ఉన్నత విలువలు పాటించి జీవితంలో అత్యున్నత స్థానానికి చేరుకో వాలని డీఎస్పీ కేవీ సత్యనారాయణ అన్నారు. సం క్రాంతి నేపథ్యంలో స్థానిక సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడామైదానంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన క్రీడల పోటీలను డీఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లా డుతూ యువత జూదక్రీడల వైపు వెళ్లరాదన్నారు. సం క్రాంతి అంటే కుటుంబసభ్యుల నడుమ ఆనందాన్ని పం చుకునే పండుగ అని, దానిని అలానే నిర్వహించుకో వాలన్నారు. కార్యక్రమంలో సీఐ పి.బాలసురేష్ బాబు, ఎస్సై ఎం.సాగర్‌బాబు, ప్రిన్సిపాల్ ఎస్.ప్ర సాద్‌బాబు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, రిటైర్డ్ పీడీ నరసింహరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్రాంతికి వాలీబాల్ పోటీలు

కొయ్యలగూడెం : సంక్రాంతి పండుగ నేపథ్యంలో కొయ్యలగూడెం మండల స్థాయిలో యువతకు వాలీ బాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్సై జీజే విష్ణువ ర్ధన్ పేర్కొన్నారు. ఈనెల 9, 10, 11 తేదీల్లో టోర్నీ నిర్వహిస్తున్నామన్నారు. టోర్నీలో పాల్గొనేవారు పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలన్నారు.

కుటుంబ సభ్యులతో పండుగ చేసుకోవాలి

పోలవరం రూరల్ : సంక్రాంతి పండుగను కుటుంబస భ్యులతో ఆనందంగా నిర్వహించుకోవాలని పోల వరం సీఐ కె.విజయబాబు అన్నారు. పోలవరంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడిపందేలు, గుండాట, పేకాట వంటివాటిపై యువత వెళ్లకుండా, సాంప్రదాయ క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు. పోలవరం ఎస్సై ఎస్ఎస్ పవన్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

చింతలపూడి : కోడి పందేలు, పేకాట వంటి జూదా లతో జీవితాలను నాశనం చేసుకోవద్దని తహసీల్దార్ కృష్ణజ్యోతి, ఎస్సై హరికృష్ణ విజ్ఞప్తి చేశారు. సీతానగరం సచివాలయంలో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. సంక్రాం తి పండుగను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో సాంప్రదాయ బద్ధంగా జరు పుకోవాలని పిలుపునిచ్చారు.

బుట్టాయగూడెం : సంక్రాంతి పండుగకు యువత సాంప్రదాయ ఆటల పోటీలు నిర్వహించుకోవాలని తహసీల్దార్ ఎస్. శారాశాంతి, ఎస్సై ఎం.జయబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పురస్కరిం చుకుని గ్రామాల్లో కోడిపందేలు, గుం డాట వంటి ఆటలను ఆడకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యక్ర మాలు జరిగితే సమాచారం అందించాలన్నారు.

సాంప్రదాయ క్రీడలు నిర్వహించండి

కామవరపుకోట : సంక్రాంతికి వాలీబాల్, కబడ్డీ వంటి క్రీడలు నిర్వహించాలని తడికలపూడి ఎస్సై కె.వెంకన్న అన్నారు. శనివారం కామవరపుకోట బస్టాండ్ వద్ద గ్రామస్తులకు అవగాహన కల్పించారు. జూదాలు వీడి సాంప్రదాయ క్రీడల వైపు మొగ్గు చూపాలన్నారు.

వేంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు



భక్తులకు దర్శనమిస్తున్న పారిజాతగిరి వెంకన్న

జంగారెడ్డిగూడెం : స్థానిక గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవెంకటే శ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు కొన సాగుతున్నాయి. శని వారం స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నట్లు ఈవో మానికల రాంబాబు తెలిపారు. ఉదయం సుప్రభాత సేవ మొదలుకుని స్వామి వారికి ఆరాధన, తోమాల సేవ, తీర్థప్రసాదగోష్టి, అష్టోత్తర పూజా కార్య క్రమాలను ఆలయ అర్చకులు నిర్వహించారు. ప్రధానార్చకులు నల్లూరి రవికుమారాచార్యులు పాశురాన్ని పఠించారు. భక్తులకు పి.భవానీ ప్రసాద్, టి.నాగనరేష్, పీఎస్ సురేష్‌వర్మ అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వాసవీ సాయి నగేష్, దండు ధనరాజు, రెడ్డి రంగప్రసాద్, కె.బాలకృ ష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూకాలమ్మ ఆలయంలో చండీహోమం

జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో 46వ చండీహోమం ఘనం గా నిర్వహించారు. ఆలయ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ, రామలక్ష్మి దంపతుల ఆధ్వర్యం లో ప్రధానార్చకులు యర్రమిల్లి మనోజ్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మండపం లో పలువురు దంపతులు మహాసంకల్పం, మండ పారాధన, షోడశోపచారపూజ, కుంకుమపూజ జరి పారు. అనంతరం యాగశాలలో చండీహోమం చేపట్టి మహాపూర్ణాహుతి సమర్పించారు. కార్యక్ర మంలో ఆధ్యాత్మికవేత్తలు కనుపర్తి లక్ష్మీనరసింహ ధనకుమార్, ఈమని శశికుమార్, హరే శ్రీనివాస శ్రీఅభయాంజనేయ కోలాట భజన బృందం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, నూకాంబిక సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయ ఉద్యోగుల ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న శ్రీవారి దేవస్థానం ఈఓ త్రినాథరావు

ద్వారకాతిరుమల : ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ మృతి చెం దిన శ్రీవారి గోసంరక్షణశాల పశువైద్యుడు జి.శ్రీని వాస్ కుటుంబానికి దేవస్థానం పర్మినెంట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు రూ.2.10 లక్షలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ నగదును ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు చేతుల మీదుగా మృ తుడు తండ్రి వెంకటేశ్వరరావుకు అందజేశారు. ఈఓ వెంట దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డీవీ భాస్కర్ ఉన్నారు.

శ్రీనివాసరావు కుటుంబానికి అండగా ఉంటాం

కామవరపుకోట : టి.నరసాపురం మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పనిచేస్తూ ఇటీవల అనారో గ్యంతో మృతి చెందిన కామవరపుకోటకు చెందిన పావులూరు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా సంతాపం వ్యక్తం చేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజే శారు. ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని ప్రయోజ నాలను త్వరగా వచ్చేటట్లు చూస్తామని, కుటుంబా నికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మండల కన్వీనర్ మిడతా రమేష్ బాబు, టౌన్ కన్వీనర్ నానాది సాగర్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ పండు జగదీష్, షేక్ మీరవల్లి ఉన్నారు.

హైవే నిర్మాణానికి సహకరిస్తాం

కొయ్యలగూడెం : బయ్యనగూడెం గ్రామాభివృద్ధి విషయంలో కష్టనష్టాలు ఎదురైనా పూర్తి సహకారం అందజేస్తామని రాజకీయ అఖిలపక్ష పార్టీ నాయ కులు పేర్కొన్నారు. శనివారం శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగ ణంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోతన తాతారావు సమక్షంలో సమావేశం నిర్వహిం చారు. ఈ నేపథ్యంలో దేవరపల్లి – తల్లాడ జాతీయ ప్రధాన రహదారి 516–డి విస్తరణ నేపథ్యంలో రోడ్డుకి ఇరువైపులా ఉన్న ఎఫ్ఎంబీ సర్వేపై ఉన్న అభ్యంతరాలను చర్చించారు. హైవే నిర్మాణం వల్ల ఇరువైపులా దుకాణ సముదాయాలు కోల్పోతున్నాయని అయితే ఒక ప్రక్క తక్కువ గాను, మరోప్రక్క ఎక్కువగాను దుకాణాలను తొల గించాల్సి వస్తోందని అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆర్అండ్‌బీ శాఖ దృ ష్టికి సమస్యను తీసుకువెళ్లాలని నిర్ణయం చేశారు. వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు, సర్పంచి లిం గిశెట్టి అనంతలక్ష్మి, ఉప సర్పంచ్ కోరుకొండ లలిత, కంభంపాటి బుజ్జిబాబు, మద్దు తేజ విశ్వనా థ్, భవిరిశెట్టి సుబ్బారావు, పారేపల్లి ప్రసాద్, సిం గంసెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.